క్లుప్తంగా

సాయిబాబా హుండీ ఆదాయం రూ.7.59 లక్షలు



హుండీ లెక్కింపు చేపడుతున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

తిరుపతి కల్చరల్: కొంకావీధిలో వెలిసిన శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయం హుండీ లెక్కింపు ద్వారా రూ.7,59,305 ఆదాయం లభించింది. ఈ మేరకు శ్రీద్వారకామాయి శ్రీషిర్డీ సాయిబాబా సేవా సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయినాథుని మందిరంలో హుండీ లెక్కింపు చేపట్టారు. సేవా సమాజ్ గౌరవాధ్యక్షుడు మబ్బు దేవనారాయణరెడ్డి, కార్పొరేటర్ కుడిలి సుబ్రమణ్యం, కమిటీ ప్రతినిధులు బాలకృష్ణ, దుర్గం శ్రీనివాస్, మర్దం శివ, పి.వి జయలక్ష్మి, సి.రమేష్, కె.హరిబాబు, శ్రీను యాదవ్, వై.లక్ష్మి, పి.రాజమణి అమ్మ, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


ఆస్తమాను నిర్లక్ష్యం చేయొద్దు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

తిరుపతి తుడా: ఆస్తమాను నిర్లక్ష్యం చేయవద్దని ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ సూచించారు. ఎస్వీ మెడికల్ కళాశాల, అసోసియేషన్ ఆఫ్ పల్మనాలజిస్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆస్తమా లక్షణాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని ఆదిలోనే వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలన్నారు. వ్యాధిని గుర్తించిన వెంటనే మెరుగైన వైద్యం చేయించుకొని పూర్తిస్థాయిలో నివారించుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో ఆస్తమా సమస్యలు ఎక్కువగా బయటపడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు, ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బారావు, సీనియర్ వైద్యుడు డాక్టర్ ప్రేమానంద తదితరులు పాల్గొన్నారు.

రుయాలో అదే నిర్లక్ష్యం



ఆసుపత్రి ప్రాంగణంలో టన్నులు కొద్ది పేరుకుపోయిన వ్యర్థాలు

తిరుపతి తుడా: రుయా ఆసుపత్రిలో పారిశుధ్య నిర్లక్ష్యం ప్రమాదకరంగా మారింది. పారిశుధ్య నిర్వహణ సంస్థ సరైన చర్యలు చేపట్టకపోవడంతో టన్నుల కొద్ది సేకరించిన వ్యర్థాలు ఆసుపత్రిలోనే కుళ్లి దుర్గంధం వెదజల్లుతోంది. ఆసుపత్రి వ్యర్థాలను రుయా ప్రాంగణంలోనే నిల్వ చేస్తుండడంతో ఇటీవల రెండు పర్యాయాలు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పక్కనే ఉన్న ఐడీహెచ్ వార్డులోకి పొగ, వ్యర్థాలు చేరడంతో రోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారు సంబంధిత అధికారులు పారిశుధ్య నిర్వాహకులపై చర్యలు తీసుకోకపోవడంతో వ్యర్థాలను యథావిధిగా డంపింగ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వ్యర్థాలు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. మరోసారి అగ్ని ప్రమాదం చోటు చేసుకోక ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

నిబద్ధతతో విధులు నిర్వర్తించండి

తిరుపతి తుడా: ఎన్నికల విధులను అందరూ నిబద్ధతతో నిర్వర్తించాలని తిరుపతి లోక్‌సభ జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్‌కుమార్‌ఘోష్ అన్నారు. మంగళవారం స్థానిక కచ్ఛపి ఆడిటోరియంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. పాల్గొన్న తిరుపతి లోక్‌సభ జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్‌కుమార్‌ఘోష్ మాట్లాడుతూ ఎన్నికల విధులు అందరూ చక్కగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు పంపిణీ కేంద్రంలో అన్ని సక్రమంగా తనిఖీ చేసుకోవాలని అన్నారు. ఎక్కడా కూడా విధుల్లో అలసత్వం వహించరాదని అన్నారు. ఇచ్చిన పనులను నిబద్ధతతో, ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గక నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ ఎ.ఆర్.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ వైద్యపరీక్షలు

శ్రీకాళహస్తి: రాష్ట్రీయ సేవాసమితి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం మూడవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పానగల్‌లో గల రాస్ మహిళా వాణి కార్యాలయంలో మంగళవారం ఉచిత క్యాన్సర్ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అంతకుముందు మునిరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంచాలకులు నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో క్యాన్సర్ మహమ్మారి అధికంగా ఉన్న నేపథ్యంలో ఆదిలోనే గుర్తించేందుకు ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు, రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్–బి, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు వెంకయ్యబాబు, రెడ్డికుమారి, మెహతాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమిని చిత్తుగా ఓడించండి



ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన ముస్లిం కుటుంబాలు

- వైఎస్సార్ సీపీలోకి వందలాది ముస్లిం కుటుంబాలు
- భూమన అభినయ్, గురుమూర్తి గెలుపుతో సంక్షేమం సాధిద్దాం
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పిలుపు

తిరుపతి కల్చరల్: ముస్లింలను వంచనతో దగా చేస్తున్న కూటమి నేతల కుట్రలను వ్యతిరేకిస్తూ టీడీపీ, జనసేనకు చెందిన 300 ముస్లిం కుటుంబాలు, వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ మైనారిటీ నేతలు సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, ఎస్‌కే బాబు, ఎస్.ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పద్మావతి పురంలోని భూమన నివాసం వద్ద ఈ కార్యక్రమం చేపట్టారు. వీరికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్న బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల కూటమిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తున్నారని, అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవిస్తున్న మనల్ని వేరు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తున్న ఎన్‌డీఏ కూటమికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్‌లకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా భూమన అభినయ్‌రెడ్డిని, ఎంపీగా డాక్టర్ మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ముస్లింల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని చెప్పారు. జగనన్న ప్రభుత్వం ముస్లింలకు అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మైనారిటీ నేతలు ఎస్‌కే బాబు, సయ్యద్ షఫీ అహ్మద్, ఖాదర్‌బాషా మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముస్లింల సంక్షేమాన్ని గుర్తించి 4 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందన్నారు. తండ్రి స్ఫూర్తితో ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలను అక్కున చేర్చుకొని నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని తెలిపారు. ముస్లింలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్నారని పేర్కొన్నారు. కుట్ర పూరిత వంచనతో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేస్తామని చెబుతున్న బీజేపీతో టీడీపీ, జనసేన వంత పాడుతున్నాయని ధ్వజమెత్తారు. ముస్లింలను చంద్రబాబు తోఫా అడుక్కోమని చెబుతున్నాడని దుయ్యబట్టారు. సేమియా, నెయ్యి ప్యాకెట్లు ఇస్తామంటే ఇంత కంటే దారుణం మరొకటి లేదన్నారు. చంద్రబాబు వస్తే ముస్లింలు స్వేచ్ఛగా బతికే పరిస్థితి ఉండదని, తిరుపతిలోని యావత్ ముస్లింలు మేల్కొని ముస్లిం మైనారిటీ కుటుంబాల అభ్యున్నతికి, భవిష్యత్ తరాల బాగు ఆకాంక్షిస్తూ వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనారిటీ నేతలు చాంద్‌బాషా, ఎస్ఎం.బాషా, షేక్ మహ్మద్, తౌషిత్, ఎస్‌టీ.ఖాదర్, నాజీర, షకీల, షర్మిల, రహీమ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



జైజగన్ నినాదాలు చేస్తున్న ముస్లిం మహిళలు

గంగమ్మకు వేపాకు అలంకరణ

తిరుపతి కల్చరల్: గంగమ్మ జాతర మాసంలోని మంగళవారం సందర్భంగా అమ్మవారి ప్రత్యేకంగా వేపాకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గంగ జాతర నెల మంగళవారం కావడంతో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ఉదయం అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బంగారు ముఖబింబం, బంగారు వజ్ర కిరీటం ధరింపజేశారు. వేపాకు అలంకరణలో గంగమ్మతల్లిని కొలువు తీర్చి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన మంగళవారం రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని వెయ్యి కళ్ల దుత్తల ప్రదక్షిణలు, పొంగళ్ల నైవేద్యం సమర్పణతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కె.మమత, ఆలయ అర్చకులు మురళీ స్వామి, రామకృష్ణ స్వామి, రాఘవస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



వేపాకు అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీతాతయ్యగుంట గంగమ్మ తల్లి

న్యాయవాదుల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

తిరుపతి లీగల్: దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా న్యాయవాదుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ సతీమణి మౌనిష రెడ్డి తెలిపారు. తిరుపతి కోర్టు ఆవరణలో ఆమె మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువ న్యాయవాదులకు నెలకు రూ.5 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని జగనన్న ప్రభుత్వం అందించిందన్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు రూ.100కోట్లు నిధులను ప్రభుత్వం అందించిందని తెలిపారు. అన్ని రంగాల్లోని ప్రజలకు సంక్షేమం అందించిన జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకు రావాలని కోరారు. అదేవిధంగా తిరుపతి పట్టణం అభివృద్ధికి భూమన అభినయ్ పలు రకాలుగా కృషి చేశారని, అభివృద్ధి కొనసాగాలంటే ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు దొరబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరహరిరెడ్డి, కార్యదర్శి ఐ.చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయ్‌భాస్కర్‌రెడ్డి, తిరుపతి పట్టణ అధ్యక్షుడు కె.విజయ్‌కుమార్, రాజశేఖర్ మహిళా న్యాయవాదులు భారతి, అభిత తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుపై రైతులకు అవగాహన

చంద్రగిరి: కందులవారిపల్లి పంచాయతీలో ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం నవధాన్యాల సాగు గురించి రైతులకు క్షుణ్ణంగా తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. భూసారాన్ని పరిరక్షించుకోవడం ప్రతి రైతు కర్తవ్యమన్నారు. ఎటువంటి కెమికల్స్ వాడకుండా ప్రకృతి వ్యవసాయం, జీవామృతం ద్వారా రైతులు వ్యవసాయం చేయాలని ఆయన సూచించారు. నవధాన్యాల్లో ఆహార ధాన్యాలు, చిరు ధాన్యాలు, పప్పు దినుసులు, ఆకు కూరలు, తీగజాతి విత్తనాలు, విత్తన గుళికలు ఉంటాయన్నారు. కెమికల్స్ వాడకుండా వీటిని పండించుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆయన తెలియజేశారు. అనంతరం కందులవారిపల్లిలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి, రైతులకు ఉచితంగా నవధాన్యాల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం పట్టాభి రెడ్డి, ఎస్ఆర్‌పి సురేందర్ రెడ్డి, ఎంటీ శ్రీదేవి, గీతారాణి తదితరులు పాల్గొన్నారు.



విత్తనాలను పంపిణీ చేస్తున్న డీపీఎం షణ్ముగం తదితరులు

ఎస్‌డీహెచ్‌ఆర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

తిరుపతి సిటీ: న్యూబాలాజీ కాలనీలోని ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ చూపి 475డిస్టింక్షన్లను సాధించారని ప్రిన్సిపల్ ఎ.ఉషా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 20మంది విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించారని తెలియజేశారు. బీఎస్సీలో కె.సుష్మ 9.61, గ్రీష్మా 9.57, పి.గంగా 9.42, ఆర్.ఉమాదేవి 9.29, బీకాంలో పి.వర్ష 9.42, పి.క్రిష్ణసాయి 9.24, బీబీఏలో కె.ఉషారాణి 9.18, బీసీఏలో ఎం.ధాత్రిక 9.15, బీసీఏ గ్రూప్‌లో ఎ.తేజస్విని 9.12, ఎస్.వర్ష 9.09, సి.గాయత్రి 8.26 శాతం సాధించారని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డీపీఎస్ చక్రవర్తిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



డిగ్రీ ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులు

ప్రతిభ చాటిన కృష్ణతేజ విద్యార్థులు

తిరుపతి సిటీ: ఎస్వీయూ మంగళవారం విడుదల చేసిన డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాలలో రేణిగుంట రోడ్డులోని కృష్ణతేజ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ ఎండీ గౌస్ తెలిపారు. బీకాంలో ఎ.సుజిత్ కుమార్ 9.26 శాతం, ఎన్.తరణి సాయి 8.49, టి.ప్రసాద్ 8.45శాతం సాధించగా, బీఎస్సీ (ఎంఎస్‌సీఎస్)లో ఎస్.లేఖ్యా 9.18, జి.శాంతిప్రియ 8.25, కట్టా హరీష్ 8.10శాతం సాధించారని తెలిపారు. బీఎస్సీ(బీసీఏ)లో సీహెచ్.ధనుంజయరెడ్డి 8.87, పి.పూజిత 8.77, ప్రియాంక 8.53శాతం సాధించగా, బీబీఏలో పి.పూర్ణిమ 8.68, కె.వెంకట ఆర్తి 8.57, యు.లేపాక్షి 8.18శాతం సాధించారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, అధ్యాపకులు అభినందించారని తెలిపారు.

విద్యాసంస్థల నిధులు అడ్డుకోవడం దారుణం



మీడియాతో మాట్లాడుతున్న ఎస్వీయూ విద్యార్థి సంఘం నాయకులు

తిరుపతి సిటీ: రాష్ట్రంలోని విద్యాసంస్థలకు రావాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలను ఆపివేయాలని టీడీపీ, జనసేన కూటమి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం దారుణమని వైఎస్సార్ సీపీ ఎస్వీయూ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎం.ప్రేమ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన వర్సిటీలో మీడియాతో మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం సీఎం జగనన్న ప్రవేశపెట్టిన పథకాల కొనసాగింపును చంద్రబాబు అండ్ కో కుట్రపూరితంగా అడ్డుకుంటోందన్నారు. ఇలాంటి కుట్రలను యువత గమనిస్తోందని రానున్న ఎన్నికల్లో చంద్రబాబు బ్యాచ్‌కు గుణపాఠం తప్పదన్నారు. ఎన్నికల కమిషన్ పేద విద్యార్థుల అవస్థలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పలు విద్యాసంస్థలకు విడుదల చేయాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. విద్యార్థి సంఘం నాయకులు పవన్, ముని, సుంకు రవీంద్ర, నరేష్, సోమశేఖర్‌రెడ్డి, గౌతమ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం బూటకపు కూటమి కుట్రలు

తిరుపతి కల్చరల్: సార్వత్రిక ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కూటమి నేతలు బరితెగించి దుర్మార్గపు విమర్శలతో రెచ్చగొడుతూ వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్ సీపీ మహిళా నేత రుద్రరాజు శ్రీదేవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. అడుగడుగునా ప్రజల్ని వంచించిన చంద్రబాబు, ప్యాకేజీ కోసం పార్టీని తాకట్టు పెట్టిన పవన్ కల్యాణ్ పూటకొక మాట, రోజుకొక పార్టీతో జతకడుతూ అధికారం కోసం పాలకులాడడం సిగ్గు చేటన్నారు. సంక్షేమ సారథి సీఎం జగనన్నపై తప్పుడు ప్రచారాలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. జిల్లా పర్యటన నేపథ్యంలో చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అక్రమాలపై బాబు, పవన్ విమర్శ గుప్పించారన్నారు. నేడు అక్రమార్కుడికి సీటు ఇచ్చి గెలిపించండి అంటూ తిరుపతి ప్రచారానికి రావడం నీతిమాలిన రాజకీయం కాదా అని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంటే ఏంటో ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి గత మూడేళ్లలో తిరుపతిలో చేసి చూపి ప్రజా మన్ననలు అందుకున్నారని తెలిపారు. భూమన అభినయ్‌ను తిరుపతి ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించడం తథ్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ నేతలు గల్లా కవిత, శైలజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మహిళా నేత రుద్రరాజు శ్రీదేవి

వైఎస్సార్ సీపీకి బ్రహ్మరథం పడుతున్న దళితులు

తిరుపతి కల్చరల్: నవరత్నాలతో అణగారిన బతుకుల్లో వెలుగులు నింపిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి జిల్లాలోని యావత్ దళితులు అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం గెలుపులో భాగస్వాములు కానున్నారని ఆ పార్టీ దళిత విభాగం నేతలు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా గత నెల రోజులుగా జిల్లాలోని అన్ని దళితవాడల్లో సంక్షేమ సారథి జగనన్న గెలుపుతోపాటు జిల్లాలోని వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేపట్టామన్నారు. ఎక్కడికెళ్లినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను దళిత కుటుంబాలు ఆదరించాయన్నారు. ఈ నెల 13న జరుగనున్న ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాల ఆశీస్సులతో వైఎస్సార్ సీపీ విజయం తప్పదని స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, నాయకులు నాగేంద్ర, లలితమ్మ పాల్గొన్నారు.



సూక్ష్మ పరిశీలకులు కళ్లులాంటివారు

తిరుపతి అర్బన్: భారత ఎన్నికల కమిషన్‌కు సూక్ష్మ పరిశీలకులు కళ్లు, చెవుల వంటివారని తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఉజ్వల్‌కుమార్‌ఘోష్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కచ్ఛపి ఆడిటోరియంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించిన సూక్ష్మపరిశీలకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా అని పరిశీలించి రిపోర్ట్ చేయడం కోసం ఎన్నికల కమిషన్ నియమించిందన్నారు. వారిపై ఎంతో గురుతర బాధ్యత ఉందన్నారు. పోలింగ్ రోజున జరిగే ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకులను నియమిస్తామన్నారు. శిక్షణలో పలు బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియలో కీలక పాత్ర

పోలింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకులది కీలక పాత్ర అని చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకుడు కైలాష్ వాంఖడే అన్నారు. మంగళవారం ఎస్వీ ఆడిటోరియంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నియమించిన సాధారణ పరిశీలకులకు సూక్ష్మ పరిశీలకులు ప్రతినిధులుగా వ్యవహరిస్తారని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా బాధ్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఆర్‌ఓ నిషాంత్ రెడ్డి, ఎస్డీసీ రామ్మోహన్ పాల్గొన్నారు.

భాష్యకార్ల ఉత్సవాలు ప్రారంభం

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజులపాటు భాష్యకార్ల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం భాష్యకార్లు తిరుచ్చిపై మాడవీధుల్లో విహరించారు. ఉత్సవాల్లో మంగళవారం ఉదయం సుప్రభాత సేవతో నిత్యపూజా కైంకర్యాలు జరిపారు. సాయంత్రం తిరుచ్చిపై భాష్యకార్లు మాడవీధుల్లో విహరించారు. ఆలయనికి చేరుకున్న ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీధర్‌భట్టాచార్య మాట్లాడుతూ విశిష్టాద్వైత్వాన్ని వ్యాప్తిలోకి తెచ్చిన వారిలో భాష్యకార్లు ప్రముఖులని అన్నారు.



బాబు, పవన్ ప్రచారంలో..
ఏరులై పారిన మద్యం

టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంగళవారం రాత్రి తిరుపతిలో ఎన్నికల ప్రచార ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో మద్యం ఏరులై పారింది. యువత మద్యం మత్తులో తూలుతూ కేరింతలు కొట్టడం కనిపించింది. చిన్నవయసు పిల్లలు సైతం నడి రోడ్డుపై మందు తాగుతూ కనిపించారు. ఇలాంటి పార్టీలతో యువత నాశనం అవుతుందని చర్చించుకోవడం కనిపించింది. ముందే కోతి... అందునా కల్లు తాగిందన్న చందాన ప్రచార ర్యాలీలో యువత చేష్టలు కనిపించాయి. అంబులెన్స్‌కు సైతం దారి ఇవ్వకుండా ద్విచక్ర వాహనాలను రోడ్డులో అడ్డుదిడ్డంగా నడపడం, నిలిపివేయడంతో అక్కడి జనం దూషించడం గమనార్హం. - సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



ప్రచార ర్యాలీలో యువత ఆగడాలతో నిలిచిన అంబులెన్స్ వాహనం



మద్యం తాగుతున్న యువకుడు





మద్యం దుకాణాల వద్ద టీడీపీ కార్యకర్తలు

క్లుప్తంగా

సాయిబాబా హుండీ ఆదాయం రూ.7.59 లక్షలు



హుండీ లెక్కింపు చేపడుతున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

తిరుపతి కల్చరల్: కొంకావీధిలో వెలిసిన శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయం హుండీ లెక్కింపు ద్వారా రూ.7,59,305 ఆదాయం లభించింది. ఈ మేరకు శ్రీద్వారకామాయి శ్రీషిర్డీ సాయిబాబా సేవా సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయినాథుని మందిరంలో హుండీ లెక్కింపు చేపట్టారు. సేవా సమాజ్ గౌరవాధ్యక్షుడు మబ్బు దేవనారాయణరెడ్డి, కార్పొరేటర్ కుడితి సుబ్రమణ్యం, కమిటీ ప్రతినిధులు బాలకృష్ణ, దుర్గం శ్రీనివాస్, మర్దం శివ, పి.వి జయలక్ష్మి, సి.రమేష్, కె.హరిబాబు, శ్రీను యాదవ్, వై.లక్ష్మి, పి.రాజమణి అమ్మ, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


ఆస్తమాను నిర్లక్ష్యం చేయొద్దు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

తిరుపతి తుడా: ఆస్తమాను నిర్లక్ష్యం చేయవద్దని ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ సూచించారు. ఎస్వీ మెడికల్ కళాశాల, అసోసియేషన్ ఆఫ్ పల్మనాలజిస్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆస్తమా లక్షణాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని ఆదిలోనే వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలన్నారు. వ్యాధిని గుర్తించిన వెంటనే మెరుగైన వైద్యం చేయించుకొని పూర్తిస్థాయిలో నివారించుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో ఆస్తమా సమస్యలు ఎక్కువగా బయటపడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు, ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బారావు, సీనియర్ వైద్యుడు డాక్టర్ ప్రేమానంద తదితరులు పాల్గొన్నారు.

రుయాలో అదే నిర్లక్ష్యం



ఆసుపత్రి ప్రాంగణంలో టన్నులు కొద్దీ పేరుకుపోయిన వ్యర్థాలు

తిరుపతి తుడా: రుయా ఆసుపత్రిలో పారిశుధ్య నిర్లక్ష్యం ప్రమాదకరంగా మారింది. పాదరిశుధ్య నిర్వహణ సంస్థ సరైన చర్యలు చేపట్టకపోవడంతో టన్నుల కొద్దీ సేకరించిన వ్యర్థాలు ఆసుపత్రిలోనే కుళ్లి దుర్గంధం వెదజల్లుతోంది. ఆసుపత్రి వ్యర్థాలను రుయా ప్రాంగణంలోనే నిల్వ చేస్తుండడంతో ఇటీవల రెండు పర్యాయాలు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పక్కనే ఉన్న ఐడీహెచ్ వార్డులోకి పొగ, వ్యర్థాలు చేరడంతో రోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారు సంబంధిత అధికారులు పారిశుధ్య నిర్వాహకులపై చర్యలు తీసుకోకపోవడంతో వ్యర్థాలను యథావిధిగా డంపింగ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వ్యర్థాలు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. మరోసారి అగ్ని ప్రమాదం చోటు చేసుకోక ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

నిబద్ధతతో విధులు నిర్వర్తించండి

తిరుపతి తుడా: ఎన్నికల విధులను అందరూ నిబద్ధతతో నిర్వర్తించాలని తిరుపతి లోక్‌సభ జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్‌కుమార్‌ఘోష్ అన్నారు. మంగళవారం స్థానిక కచ్చపి ఆడిటోరియంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. పాల్గొన్న తిరుపతి లోక్‌సభ జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్‌కుమార్‌ఘోష్ మాట్లాడుతూ ఎన్నికల విధులు అందరూ చక్కగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు పంపిణీ కేంద్రంలో అన్ని సక్రమంగా తనిఖీ చేసుకోవాలని అన్నారు. ఎక్కడా కూడా విధుల్లో అలసత్వం వహించరాదని అన్నారు. ఇచ్చిన పనులను నిబద్ధతతో, ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గక నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ వి.ఆర్.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ వైద్యపరీక్షలు

శ్రీకాళహస్తి: రాష్ట్రీయ సేవాసమితి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం మూడవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పానగల్‌లో గల రాస్ మహిళా వాణి కార్యాలయంలో మంగళవారం ఉచిత క్యాన్సర్ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అంతకుముందు మునిరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంచాలకులు నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో క్యాన్సర్ మహమ్మారి అధికంగా ఉన్న నేపథ్యంలో ఆదిలోనే గుర్తించేందుకు ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు, రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్–బి, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు వెంకయ్యబాబు, రెడ్డికుమారి, మెహతాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమిని చిత్తుగా ఓడించండి



ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన ముస్లిం కుటుంబాలు

- వైఎస్సార్ సీపీలోకి వందలాది ముస్లిం కుటుంబాలు
- భూమన అభినయ్, గురుమూర్తి గెలుపుతో సంక్షేమం సాధిద్దాం
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పిలుపు

తిరుపతి కల్చరల్: ముస్లింలను వంచనతో దగా చేస్తున్న కూటమి నేతల కుట్రలను వ్యతిరేకిస్తూ టీడీపీ, జనసేనకు చెందిన 300 ముస్లిం కుటుంబాలు, వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ మైనారిటీ నేతలు సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, ఎస్‌కే బాబు, ఎస్.ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పద్మావతి పురంలోని భూమన నివాసం వద్ద ఈ కార్యక్రమం చేపట్టారు. వీరికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్న బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల కూటమిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తున్నారని, అన్నదమ్ముల్లా కలిసిమెలసి జీవిస్తున్న మనల్ని వేరు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తున్న ఎన్‌డీఏ కూటమికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్‌లకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా భూమన అభినయ్‌రెడ్డిని, ఎంపీగా డాక్టర్ మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ముస్లింల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని చెప్పారు. జగనన్న ప్రభుత్వం ముస్లింలకు అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మైనారిటీ నేతలు ఎస్‌కే బాబు, సయ్యద్ షఫీ అహ్మద్, ఖాదర్‌బాషా మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముస్లింల సంక్షేమాన్ని గుర్తించి 4 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందన్నారు. తండ్రి స్ఫూర్తితో ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలను అక్కున చేర్చుకొని నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని తెలిపారు. ముస్లింలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్నారని పేర్కొన్నారు. కుట్ర పూరిత వంచనతో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేస్తామని చెబుతున్న బీజేపీతో టీడీపీ, జనసేన వంత పాడుతున్నాయని ధ్వజమెత్తారు. ముస్లింలను చంద్రబాబు తోఫా అడుక్కోమని చెబుతున్నాడని దుయ్యబట్టారు. సేమియా, నెయ్యి ప్యాకెట్లు ఇస్తామంటే ఇంత కంటే దారుణం మరొకటి లేదన్నారు. చంద్రబాబు వస్తే ముస్లింలు స్వేచ్ఛగా బతికే పరిస్థితి ఉండదని, తిరుపతిలోని యావత్ ముస్లింలు మేల్కొని ముస్లిం మైనారిటీ కుటుంబాల అభ్యున్నతికి, భవిష్యత్ తరాల బాగు ఆకాంక్షిస్తూ వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనారిటీ నేతలు దాదీబాషా, ఎస్ఎం.బాషా, షేక్ మహ్మద్, తౌషిత్, ఎస్‌టీ.ఖాదర్, నాజీర, షకీల, షర్మిల, రహీమ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



జైజగన్ నినాదాలు చేస్తున్న ముస్లిం మహిళలు

విద్యాసంస్థల నిధులు అడ్డుకోవడం దారుణం



మీడియాతో మాట్లాడుతున్న ఎస్వీయూ విద్యార్థి సంఘం నాయకులు

తిరుపతి సిటీ: రాష్ట్రంలోని విద్యాసంస్థలకు రావాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలను ఆపివేయాలని టీడీపీ, జనసేన కూటమి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం దారుణమని వైఎస్సార్ సీపీ ఎస్వీయూ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎం.ప్రేమ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన వర్సిటీలో మీడియాతో మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం సీఎం జగనన్న ప్రవేశపెట్టిన పథకాల కొనసాగింపును చంద్రబాబు అండ్ కో కుట్రపూరితంగా అడ్డుకుంటోందన్నారు. ఇలాంటి కుట్రలను యువత గమనిస్తోందని రానున్న ఎన్నికల్లో చంద్రబాబు బ్యాచ్‌కు గుణపాఠం తప్పదన్నారు. ఎన్నికల కమిషన్ పేద విద్యార్థుల అవస్థలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పలు విద్యాసంస్థలకు విడుదల చేయాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. విద్యార్థి సంఘం నాయకులు పవన్, ముని, సుంకు రవీంద్ర, నరేష్, సోమశేఖర్‌రెడ్డి, గౌతమ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం బూటకపు కూటమి కుట్రలు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మహిళా నేత రుద్రరాజు శ్రీదేవి

తిరుపతి కల్చరల్: సార్వత్రిక ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కూటమి నేతలు బరితెగించి దుర్మార్గపు విమర్శలతో రెచ్చగొడుతూ వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్ సీపీ మహిళా నేత రుద్రరాజు శ్రీదేవి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. అడుగడుగునా ప్రజల్ని వంచించిన చంద్రబాబు, ప్యాకేజీ కోసం పార్టీని తాకట్టు పెట్టిన పవన్ కల్యాణ్ పూటకొక మాట, రోజుకొక పార్టీతో జతకడుతూ అధికారం కోసం పాలకులాడడం సిగ్గు చేటన్నారు. సంక్షేమ సారథి సీఎం జగనన్నపై తప్పుడు ప్రచారాలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. జిల్లా పర్యటన నేపథ్యంలో చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అక్రమాలపై బాబు, పవన్ విమర్శలు గుప్పించారన్నారు. నేడు అక్రమార్కుడికి సీటు ఇచ్చి గెలిపించండి అంటూ తిరుపతి ప్రచారానికి రావడం నీతిమాలిన రాజకీయం కాదా అని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంటే ఏంటో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి గత మూడేళ్లలో తిరుపతిలో చేసి చూపి ప్రజా మన్ననలు అందుకున్నారని తెలిపారు. భూమన అభినయ్‌ను తిరుపతి ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించడం తథ్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ నేతలు గల్లా కవిత, శైలజ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి బ్రహ్మరథం పడుతున్న దళితులు



తిరుపతి కల్చరల్: నవరత్నాలతో ఆణగారిన బతుకుల్లో వెలుగులు నింపిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి జిల్లాలోని యావత్ దళితులు అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం గెలుపులో భాగస్వామ్యులు కానున్నారని ఆ పార్టీ దళిత విభాగం నేతలు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా గత నెల రోజులుగా జిల్లాలోని అన్ని దళితవాడల్లో సంక్షేమ సారథి జగనన్న గెలుపుతోపాటు జిల్లాలోని వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేపట్టామన్నారు. ఎక్కడికెళ్లినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను దళిత కుటుంబాలు ఆదరించాయన్నారు. ఈ నెల 13న జరుగనున్న ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాల ఆశీస్సులతో వైఎస్సార్ సీపీ విజయం తప్పదని స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, నాయకులు నాగేంద్ర, లలితమ్మ పాల్గొన్నారు.

సూక్ష్మ పరిశీలకులు కళ్లులాంటివారు

తిరుపతి అర్బన్: భారత ఎన్నికల కమిషన్‌కు సూక్ష్మ పరిశీలకులు కళ్లు, చెవుల వంటివారని తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఉజ్వల్‌కుమార్‌ఘోష్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించిన సూక్ష్మపరిశీలకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా అని పరిశీలించి రిపోర్ట్ చేయడం కోసం ఎన్నికల కమిషన్ నియమించిందన్నారు. వారిపై ఎంతో గురుతర బాధ్యత ఉందన్నారు. పోలింగ్ రోజున జరిగే ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకులను నియమిస్తామన్నారు. శిక్షణలో పలు బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియలో కీలక పాత్ర


పోలింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకులది కీలక పాత్ర అని చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకుడు కైలాష్ వాంఖడే అన్నారు. మంగళవారం ఎస్వీ ఆడిటోరియంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నియమించిన సాధారణ పరిశీలకులకు సూక్ష్మ పరిశీలకులు ప్రతినిధులుగా వ్యవహరిస్తారని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా బాధ్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఆర్‌ఓ నిషాంత్ రెడ్డి, ఎస్డీసీ రామ్మోహన్ పాల్గొన్నారు.

భాష్యకార్ల ఉత్సవాలు ప్రారంభం



నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజులపాటు భాష్యకార్ల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం భాష్యకార్లు తిరుచ్చిపై మాడవీధుల్లో విహరించారు. ఉత్సవాల్లో మంగళవారం ఉదయం సుప్రభాత సేవతో నిత్యపూజా కైంకర్యాలు జరిపారు. సాయంత్రం తిరుచ్చిపై భాష్యకార్లు మాడవీధుల్లో విహరించారు. ఆలయానికి చేరుకున్న ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీధర్‌భట్టాచార్య మాట్లాడుతూ విశిష్టాద్వైతాన్ని వ్యాప్తిలోకి తెచ్చిన వారిలో భాష్యకార్లు ప్రముఖులని అన్నారు.

గంగమ్మకు వేపాకు అలంకరణ



వేపాకు అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీతాతయ్యగుంట గంగమ్మ తల్లి

తిరుపతి కల్చరల్: గంగమ్మ జాతర మాసంలోని మంగళవారం సందర్భంగా అమ్మవారి ప్రత్యేకంగా వేపాకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గంగ జాతర నెల మంగళవారం కావడంతో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ఉదయం అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బంగారు ముఖబింబం, బంగారు వజ్ర కిరీటం ధరింపజేశారు. వేపాకు అలంకరణలో గంగమ్మతల్లిని కొలువు తీర్చి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన మంగళవారం రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని వెయ్యి కళ్ల దుత్తల ప్రదక్షిణలు, పొంగళ్ల నైవేద్యం సమర్పణతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కె.మమత, ఆలయ అర్చకులు మురళీ స్వామి, రామకృష్ణ స్వామి, రాఘవస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

తిరుపతి లీగల్: దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా న్యాయవాదుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ సతీమణి మానీష రెడ్డి తెలిపారు. తిరుపతి కోర్టు ఆవరణలో ఆమె మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువ న్యాయవాదులకు నెలకు రూ.5 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని జగనన్న ప్రభుత్వం అందించిందన్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు రూ.100కోట్లు నిధులను ప్రభుత్వం అందించిందని తెలిపారు. అన్ని రంగాల్లోని ప్రజలకు సంక్షేమం అందించిన జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకు రావాలని కోరారు. అదేవిధంగా తిరుపతి పట్టణం అభివృద్ధికి భూమన అభినయ్ పలు రకాలుగా కృషి చేశారని, అభివృద్ధి కొనసాగాలంటే ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు దొరబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరహరిరెడ్డి, కార్యదర్శి ఐ.చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయ్‌భాస్కర్‌రెడ్డి, తిరుపతి పట్టణ అధ్యక్షుడు కె.విజయ్‌కుమార్, రాజశేఖర్ మహిళా న్యాయవాదులు భారతి, అభిత తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుపై రైతులకు అవగాహన



విత్తనాలను పంపిణీ చేస్తున్న డీపీఎం షణ్ముగం తదితరులు

చంద్రగిరి: కందులవారిపల్లి పంచాయతీలో ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం నవధాన్యాల సాగు గురించి రైతులకు క్షుణ్ణంగా తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. భూసారాన్ని పరిరక్షించుకోవడం ప్రతి రైతు కర్తవ్యమన్నారు. ఎటువంటి కెమికల్స్ వాడకుండా ప్రకృతి వ్యవసాయం, జీవామృతం ద్వారా రైతులు వ్యవసాయం చేయాలని ఆయన సూచించారు. నవధాన్యాల్లో ఆహార ధాన్యాలు, చిరు ధాన్యాలు, పప్పు దినుసులు, ఆకు కూరలు, తీగజాతి విత్తనాలు, విత్తన గుళికలు ఉంటాయన్నారు. కెమికల్స్ వాడకుండా వీటిని పండించుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆయన తెలియజేశారు. అనంతరం కందులవారిపల్లిలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి, రైతులకు ఉచితంగా నవధాన్యాల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషన్ డీపీఎం పట్టాభి రెడ్డి, ఎస్ఆర్‌పి సురేందర్ రెడ్డి, ఎంటీ శ్రీదేవి, గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డీహెచ్‌ఆర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



డిగ్రీ ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులు

తిరుపతి సిటీ: న్యూబాలాజీ కాలనీలోని ఎస్‌డీహెచ్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ చూపి 475డిస్టింక్షన్లను సాధించారని ప్రిన్సిపల్ ఎ.ఉషా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 20మంది విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించారని తెలియజేశారు. బీఎస్సీలో కె.సుష్మ 9.61, గ్రీష్మా 9.57, పి.గంగా 9.42, ఆర్.ఉమాదేవి 9.29, బీకాంలో పి.వర్ష 9.42, పి.క్రిష్ణసాయి 9.24, బీబీఏలో కె.ఉషారాణి 9.18, బీసీఏలో ఎం.ధాత్రిక 9.15, బీసీఏ గ్రూప్‌లో ఎ.తేజస్వినీ 9.12, ఎస్.వర్ష 9.09, సి.గాయత్రి 8.26 శాతం సాధించారని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డీవీఎస్ చక్రవర్తిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ప్రతిభ చాటిన కృష్ణతేజ విద్యార్థులు

తిరుపతి సిటీ: ఎస్వీయూ మంగళవారం విడుదల చేసిన డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాలలో రేణిగుంట రోడ్డులోని కృష్ణతేజ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ ఎండీ గౌస్ తెలిపారు. బీకాంలో ఎ.సుజిత్ కుమార్ 9.26 శాతం, ఎన్.తరణి సాయి 8.49, టి.ప్రసాద్ 8.45శాతం సాధించగా, బీఎస్సీ (ఎంఎస్‌సీఎస్)లో ఎస్.రేఖ్యా 9.18, జి.శాంతిప్రియ 8.25, కట్టా హరిష్ 8.10శాతం సాధించారని తెలిపారు. బీఎస్సీ(బీసీసీఏ)లో సీహెచ్.ధనుంజయరెడ్డి 8.87, పి.పూజిత 8.77, ప్రియాంక 8.53శాతం సాధించగా, బీబీఏలో పి.పూర్ణిమ 8.68, కె.వెంకట ఆర్తి 8.57, యు.లేపాక్షి 8.18శాతం సాధించారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, అధ్యాపకులు అభినందించారని తెలిపారు.

బాబు, పవన్ ప్రచారంలో.. ఏరులై పారిన మద్యం

టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంగళవారం రాత్రి తిరుపతిలో ఎన్నికల ప్రచార ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో మద్యం ఏరులై పారింది. యువత మద్యం మత్తులో తూలుతూ కేరింతలు కొట్టడం కనిపించింది. చిన్నవయసు పిల్లలు సైతం నడి రోడ్డుపై మందు తాగుతూ కనిపించారు. ఇలాంటి పార్టీలతో యువత నాశనం అవుతుందని చర్చించుకోవడం కనిపించింది. ముందే కోతి... అందునా కల్లు తాగిందన్న చందాన ప్రచార ర్యాలీలో యువత చేష్టలు కనిపించాయి. అంబులెన్స్‌కు సైతం దారి ఇవ్వకుండా ద్విచక్ర వాహనాలను రోడ్డులో అడ్డదిడ్డంగా నడపడం, నిలిపివేయడంతో అక్కడి జనం దూషించడం గమనార్హం. - సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



ప్రచార ర్యాలీలో యువత ఆగడాలతో నిలిచిన అంబులెన్స్ వాహనం



మద్యం తాగుతున్న యువకుడు





మద్యం దుకాణాల వద్ద టీడీపీ కార్యకర్తలు